## క్లుప్తంగా

### ప్రెస్‌క్లబ్ ప్రారంభం



ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

**నల్లగొండ టూటౌన్ :** పట్టణంలోని పానగల్ రోడ్ సంజయ్‌గాంధీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్‌రెడ్డి, గాదె రమేష్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్, ఐబీసీ అధినేత ఏచూరి భాస్కర్, సీనియర్ జర్నలిస్టులు సాంబశివారెడ్డి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే వీరేశం

**నకిరేకల్ :** టీ పీసీసీ నూతన అధ్యక్షుడిగా నియామకం అయిన మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

### నిధులు మంజూరు

**మునుగోడు:** నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వివిధ గ్రామాల్లో దళిత కాలనీలకు మహర్దశ సంతరించుకోనుంది. ఆ కాలనీల్లో మురికి కాల్వల నిర్మాణంతోపాటు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.8 కోట్ల 26 లక్షలు మంజూరయ్యాయి. మునుగోడు మండలానికి రూ.2 కోట్లు, చండూరు మండలానికి రూ.1.56 కోట్లు, చండూరు మున్సిపాలిటీకి రూ.50 లక్షలు, గట్టుప్పల్ మండలానికి రూ.70 లక్షలు, నాంపల్లి మండలానికి రూ.2 కోట్లు, మర్రిగూడకు 1.50 కోట్లు, మంజూరయ్యాయి.

### కమిషనర్‌కు సన్మానం

**నల్లగొండ టూటౌన్ :** కాలుష్య నియంత్రణలో దేశంలోనే రెండో స్థానంలో నల్లగొండ మున్సిపాలిటీ నిలిచేవిధంగా కృషిచేసి అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌ను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నల్లగొండ రాజకీయ, సామాజిక నాయకుల ప్రతినిధి బృందం సత్కరించింది. కార్యక్రమంలో డాక్టర్ ఏ.ఎ.ఖాన్, కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ అలీ, మాజీ కౌన్సిలర్ ఎండి.ఇంతియాజ్ హుస్సేన్, ఎండి.షరీఫ్, ఎజాజ్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

**బెల్లి యాదయ్యకు..**

**నల్లగొండ:** కాళోజీ జయంతి సందర్భంగా సోమవారం నల్లగొండలోని నోముల సత్యనారాయణ కార్నర్‌లో ఉదారి నాగదాసు స్మారక పురస్కార గ్రహీత డాక్టర్ బెల్లి యాదయ్యను కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొప్పు రాంబాబు, పెరమాళ్ల వెంకటేష్, పుచ్చకాయల నర్సిరెడ్డి, రమేష్, చింతపల్లి వెంకన్న పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

**శాలిగౌరారం:** టీఎస్ యూటీఎఫ్ శాలిగౌరారం మండల నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం నకిరేకల్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి సమక్షంలో జరిగాయి. సంఘం మండల అధ్యక్షుడిగా రాగి రాకేశ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చింతిరాల పురుషోత్తం, మన్నె దేవయాని, ప్రధాన కార్యదర్శిగా కడేరు రవికుమార్, కోశాధికారిగా చినేని కిశోర్, కార్యదర్శులుగా పి.మల్లేష్, ఎస్.భగత్, కె.లింగయ్య, టి.వనజాత, ఎండీ ముజీబ్‌ఖాన్, ఎం.పద్మలత, మహిళా కన్వీనర్‌గా వై.మానస, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎం.చంద్రశేఖర్, క్రీడాక కన్వీనర్‌గా సీహెచ్.జ్యోతి, పత్రిక కన్వీనర్‌గా ఎస్‌కె అల్లావుద్దీన్, అకాడమిక్ కన్వీనర్ వి.నాగయ్య, జిల్లా ప్రతినిధులుగా ఎండి రఫీ, ఏ.శంకర్, సిహెచ్ యశోద, ఎన్.చక్రపాణి, గౌరవ సలహాదారులు కె.రాములు, కె.మహబూబ్‌రెడ్డి, కె.లింగారెడ్డి ఎన్నికయ్యారు.

### ఎన్‌సీసీ సర్టిఫికెట్ల పంపిణీ

**నకిరేకల్ :** మున్సిపల్ కేంద్రంలోని ఏవీఎం ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకున్న 45 మంది విద్యార్థులకు సోమవారం ఎన్‌సీసీ 31వ బెటాలియన్ అధికారి సుబేదార్ శ్రీ హర్మేట్ సింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ కందాల స్వప్న అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి నిమ్మల శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

### ఎస్సీ సెల్ కార్యవర్గం ఎన్నిక

**నల్లగొండ:** కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ సెల్ వెన్నెముక అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి అన్నారు. సోమవారం నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎస్సీ సెల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెరిక హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గాదరి అనిల్, పట్టణ అధ్యక్షుడిగా చిరుమర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కాంపల్లి కృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, బోడ ప్రభాకర్, ఇరిగి ప్రసాద్, గణేశ్, కిర్లే స్వామి, అశోక్, మహేందర్, నరేష్ రాజు పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజీకి ఘన నివాళి

**రామగిరి(నల్లగొండ):** ప్రజాకవి కాళోజీ నారాయణరావుది ప్రజల గొడవ అని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ హసేనా అన్నారు. ఎన్జీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, తెలుగు శాఖ ఇన్‌చార్జ్ డాక్టర్ వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు గోవర్ధనగిరి, లింగస్వామి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కోటయ్య, శివరాణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

**తిప్పర్తి :** కాళోజీ జయంతి వేడుకలను తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు నర్సింహస్వామి, అరుణశ్రీ, ఉపాధ్యాయుడు సదానందం, నాయకులు జాకటి మోష, రొట్టెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కనగల్ :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సోమవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తహసీల్దార్ పద్మ, ఆర్ఐ సునీత, ఏఆర్ఐ ఎం యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ విగ్నేశ్వర్‌రెడ్డి జూనియర్ అసిస్టెంట్లు పద్మ, సరిత, సురవరం ప్రియదర్శిని, సీఓ పావని సిబ్బంది ఎఅస్లాం, లతీఫ్, రాంబాబు, లక్ష్మయ్య తదితరులున్నారు.

**నకిరేకల్ :** కవి కాళోజీ జయంతి వేడుకలను నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి మునాసు వెంకట్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, అధ్యాపకులు మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్‌రెడ్డి సతీష్, సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..**

నకిరేకల్‌లోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏవీఎం కళాశాలలో కాళోజీ జయంతిని జరుపుకున్నారు.



రామగిరి(నల్లగొండ): కాళోజీకి నివాళులర్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు



తిప్పర్తి జెడ్పీహెచ్ఎస్‌లో నివాళులర్పిస్తున్న పాశం రాంరెడ్డి, ఉపాధ్యాయులు



నకిరేకల్ : తాటికల్‌లో..



చిట్యాల: వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో..



నార్కట్‌పల్లి : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు



మునుగోడు : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బిచేనేపల్లి ప్రకాష్‌రావు, ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, ప్రతినిధులు సూర్యకుమార్, ఎన్.రాంమోహన్ రావు, భద్రయ్య, రాములు, ప్రభాకర్‌రావు, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**తాటికల్‌లో..**

నకిరేకల్ మండలం తాటికల్ జెడ్పీ హైస్కూల్‌లో కాళోజీ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవి తుల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మొసంగి హరీష్, చంద్రా, సాగర్ల సత్తయ్య, వెంకట్‌రెడ్డి, కోటయ్య, జానయ్య పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సుధాకర్, ఆర్ఐలు తరుణ్, భవాని, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శివకుమార్, సాయి, ప్రవీణ్, రాజేశ్వరి, రజిత పాల్గొన్నారు.

**చిట్యాల:** పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఎంపీడీఓ జయలక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కమిషనర్ వీరేందర్, వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం బాణాల శ్రీనయ్యచారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, గంపల రవీందర్‌రెడ్డి, చొల్లేటి నర్సింహాచారి, పెరిక కవిత, నజీరున్నీసా, జ్యోతి, విజయ, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కేతేపల్లి:** మండలంలోని భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణనావు జయంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం లింగయ్య, ఉపాధ్యాయులు రాపోలు పరమేష్, గుమ్మడవెల్లి రమేష్, గుండా వెంకటేశ్వర్లు, శ్రీధర్, మాడం శేఖర్, నాగయ్య, పరమేష్, అటెండర్ షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

**కట్టంగూర్ :** కాళోజీ రచనల స్ఫూర్తితోనే తెలంగాణ సాకారమైందని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం సైదులు ఉన్నారు.

**మునుగోడు:** ప్రముఖ కవి కాళోజీ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీడీఓ పూజ, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ విజయభాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఎంపీడీఓ జి.చినమునయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ యాకుబ్, ఎంపీఓ బి.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీఎం ప్రభాకర్, టీఏ నరసింహ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

**చండూరు:** సీపీఎం చండూరు మున్సిపల్ శాఖ, బోడంగిపర్తి సీపీఎం గ్రామ శాఖల 6వ మహాసభలను సోమవారం నిర్వహించారు. అనంతరం చండూరు మున్సిపల్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా చిట్టిమల్ల లింగయ్య, బోడంగపర్తి గ్రామ శాఖ కార్యదర్శిగా గౌసియా బేగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ పాల్గొన్నారు

### ఆర్థికసాయం అందజేత

**శాలిగౌరారం:** ఆంధ్రా ఒడిషా సరిహద్దులో రోడ్డు ప్రమాదానికి గురై ఈ నెల 6న మృతిచెందిన తుడిమిడి గ్రామానికి చెందిన బండారు సత్యనారాయణ కుటుంబాన్ని అదేగ్రామానికి చెందిన హైదరాబాద్‌లోని పవన్‌సాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యజమాని ఆలేటి శ్రీనివాసులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటింబీకులకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

### కొబ్బరికాయల వేలంపాట

**నార్కట్‌పల్లి :** చెర్వుగట్టు ఆలయానికి వెళ్లే ఆర్చీ ఎదుట ఎల్లారెడ్డిగూడెంలో కొబ్బరికాయలు ఏడాది పాటు విక్రయించుకునేందుకు వేలం పాట ఈ నెల 5వ తేదీన టెండర్ నిర్వహించారు. కాగా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుల శ్రీనివాస్ బహిరంగ వేలంలో రూ.60 లక్షల 60 వేలకు వేలం పాట దక్కించుకున్న సంగతి తెలిసిందే. నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించకపోవడంతో అదే గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనుగౌడ్‌కు రూ.43 లక్షల 40 వేలకు టెండర్ కేటాయించినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు.

### ఆలయానికి రూ.లక్ష విరాళం

**తిప్పర్తి :** మండల కేంద్రంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయం ఆర్చీ నిర్మాణానికి వీరవెల్లి నళిని సోమవారం మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, సతీమణి పాశం శ్వేతతో కలిసి రూ.లక్ష విరాళం అందజేశారు. అనంతరం వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# వేతనాలు పెంచాలని కార్మికుల ఆందోళన



వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

**చిట్యాల:** మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అఖిల పక్ష పార్టీల నాయకులతో కలిసి యాభై మందికిపైగా మున్సిపల్ కార్మికులు ఆందోళనకు దిగారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పదకొండు మందికి మాత్రమే ఇటీవల వేతనాలను పెంచారని, మిగిలిన యాభై మూడు మంది మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలంటూ ఐదు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైతం వినతి పత్రాన్ని కార్మికులు అందజేశారు. అయినప్పటికీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడంతో సోమవారం వివిధ అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలను నెలకు ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమిషనర్ వీరేందర్ మాట్లాడుతూ కొందరికి పెంచిన వేతనాలను నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో మున్సిపల్ కార్మికుల వేతనాలపై సవరణ చేసి తీర్మానం చేయనున్నట్లు వారు పేర్కొనడంతో కార్మికులు ఆందోళన విరమించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నారబోయిన శ్రీనివాసులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, గుండెబోయిన సైదులు, మారగోని ఆంజనేయులు, బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్, టీడీపీ నాయకుడు అర్రూరి సత్తయ్య, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు



నల్లగొండ టూటౌన్ : బోయవాడ గణపతి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న జగదీష్‌రెడ్డి



రామగిరి(నల్లగొండ ) : గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్న చిన్నారులు



నల్లగొండ టౌన్: గాంధీనగర్‌లో పూజలు చేస్తున్న దీపేందర్

**నల్లగొండ టూటౌన్ :** పట్టణంలోని 47వ వార్డు బోయవాడలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సోమవారం పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, సింగం రామ్మోహన్, సింగం లక్ష్మి, మాలె శరణ్యారెడ్డి, బోనగిరి దేవేందర్, మారగోని గణేశ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

**నల్లగొండ టౌన్:** పట్టణంలోని గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ సోమవారం పూజలు చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు విశ్వనాథుల శివకుమార్, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, కోట రమణ, వీరమల్ల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా గణేష్ నిమజ్జనం**

**రామగిరి(నల్లగొండ):** నల్లగొండ పట్టణం ధాత్రినగర్‌లో చిన్నారులు ఏర్పాటు చేసిన గణేశుడి నిమజ్జనం సోమవారం ఘనంగా జరిగింది. పెద్దలు కూడా చిన్నారులతో కలిసి నృత్యాలు చేశారు.

**చిట్యాల:** పట్టణంలోని వెంకటేశ్వర హిల్ కాలనీలో వీటీ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పదమూడో వార్షికోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు జడల మహేందర్, గుంటోజు మణికంఠ, చింతపల్లి నరేష్, జమాండ్ల మహేందర్, జడల సాయిరాం, ఐతరాజు సాయి, జడల నవీన్, జడల ఈశ్వర్, రావుల వినయ్, సమీర్ పాల్గొన్నారు.



చిట్యాల : పూజలు చేస్తున్న యువకులు

# ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతుల వెల్లువ

**నల్లగొండ టౌన్:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ నారాయణరెడ్డికి టీయుడబ్ల్యూజే అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టుల ప్లాట్ల అంశాన్ని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆ వినతిలో పేర్కొన్నారు. గతంలో 59 జీఓ అడ్డుపెట్టుకుని తప్పుడు నివాస పత్రాలు, నకిలీ బిల్లులు పెట్టి కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గత కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రాలు అందజేసినట్లు జర్నలిస్టులు తెలిపారు.

**రామగిరి(నల్లగొండ):** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరుద్యోగ యువకులు సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాఠకులకు తాగు నీరు, పుస్తకాలు అందుబాటులో లేవని వివరించారు.

**ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి**

**నల్లగొండ టౌన్:** ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్ చేసి నెలకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దండంపల్లి సత్తయ్య, తవిటి వెంకటమ్మ, పోలే సత్యనారాయణ, పార్వతమ్మ ఉన్నారు.

**చండూరు :** తాస్కానిగూడెం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కు ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెరిక అంజయ్య వినతి పత్రం అందజేశారు. ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మిస్తే మండలంలోని విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.



నల్లగొండ టౌన్: కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

**మండలాల్లో ప్రజావాణికి అర్జీలు కరువు**

**మర్రిగూడ :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం అధికారులు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.. కానీ ప్రజల నుంచి అర్జీలు రాలేదు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ తారకరామన్, సూపరింటెండెంట్ యాకుబ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**చిట్యాల:** ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల స్పందన కరువైంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.

**ప్రజావాణిలో రెండు దరఖాస్తులు**

**నార్కట్‌పల్లి :** మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు.

### కుట్టు మిషన్లు అందజేత

**తిప్పర్తి :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రముఖ వ్యాపారవేత్త వీరవెల్లి నళినిశ్రీనివాస్ అన్నారు. మాతృ మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన 20 మంది మహిళలకు సోమవారం మర్రిగూడం గ్రామంలో సొంత నిధులతో కుట్టు మిషన్‌లను పాశం శ్వేతరాంరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఽ మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మాతృ మహిళా మండలి అధ్యక్షురాలు విజయలక్ష్మి, డీసీసీ ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జాకటి మోష, రొట్టెల రమేష్, నాయకులు నలపరాజు శ్రీనివాస్, కిన్నెర అంజి, నాగరాజు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**నల్లగొండ రూరల్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ మండల పరిధిలోని అన్నారెడ్డి గూడెంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల కాలేజీలో నిర్వహించిన మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, రూరల్ ఎస్ఐ సైదాబాబు, శ్రవణ్, మధు పాల్గొన్నారు.

# బెల్టు దుకాణాలు మూసివేయాలని ర్యాలీ

**మునుగోడు:** బెల్టు దుకాణాలను నిర్వాహకులు స్వచ్ఛందంగా మూసివేయాలని కోరుతూ మునుగోడు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. బెల్టు దుకాణాల నిర్వాహకుల ఇళ్ల వద్దకు వెళ్లి మద్యం విక్రయించవద్దని కోరారు. అనంతరం ప్రధాన కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యంగౌడ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ అంజయ్య, మాజీ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, జితేందర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సాగర్ల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, ఎండీ అన్వర్, జిట్టగోని యాదయ్య, ఆరేళ్ల సైదులు, ముచ్చపోతుల శ్రీనివాసులు, నర్సింహ, సంపత్, యాదయ్య గౌడ్, మునుగోటి సాయి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

### ఉపాధ్యాయులకు సన్మానం

**చిట్యాల:** మండలంలోని వివిధ గ్రామాల్లో జిల్లా పరిషత్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తూ జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై నవారిని సోమవారం చిట్యాలలో పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై న పి.సైదానాయక్, సీహెచ్ వెంకటనర్సింహాచారి, పి.వెంకట్రావు, కైసర్ సబిహా, బి.బాలయ్య, పి.కరుణకార్, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై న జి.మాధవి, బి.మధుమతి, సీహెచ్.అజిత, కె.అరుణ, ఎండీ.నయీముద్దీన్, ఏ.నాగయ్య, బి.గోపాల్‌రెడ్డి, జె.మంజుల, జి.సరిత, పి.శ్రీలత, ఎం.అరుణకుమారి, ఎం.శ్రీధర్, బి.శ్రీనివాసులను సన్మానించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కంచర్లకుంట్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ నర్సింహ, నోడల్ అధికారి సైదానాయక్, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు బాదం భిక్షపతి, హెచ్ఎంలు కురుణాకర్‌రెడ్డి, శ్రీనయ్యచారి, సత్తయ్య, మండల అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్రావు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

**చండూరు(గట్టుప్పల్) :** తేరట్‌పల్లి గ్రామానికి చెందిన గౌరిగె మల్లయ్య కూతురు గౌరిగె అనూషకు మంజూరైన రూ.2,00,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ పత్రాన్ని సోమవారం మాజీ సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### పాత ఏజెన్సీని కొనసాగించాలని ధర్నా

**తిప్పర్తి :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికులను పాతవారినే కొనసాగించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వద్ద కార్మికులతో కలిసి సోమవారం ఆయన ధర్నా నిర్వహించారు. పోలె సత్యనారాయణ, భీమగాని గణేశ్, పాలగోని పద్మ, సైదమ్మ, కౌసల్య, గౌతమి పాల్గొన్నారు.

### ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వెంకటయ్య



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కౌన్సిలర్

**నల్లగొండ:** ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా బొంత వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడిగా సూర మహేష్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడిగా సూర లింగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని ఒకటో వార్డు కౌన్సిలర్, తదితరులు శాలువా కప్పి సన్మానించారు.

### 'అధికారం లేకపోతే మాదిగ సమాజానికి భవిష్యత్ లేదు'

**నల్లగొండ టౌన్:** అధికారం లేకపోతే మాదిగ సమాజానికి భవిష్యత్ ఉండదని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి నాయకుడు పోకల కిరణ్ అన్నారు. సోమవారం తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఓసంగి శ్రీను, ధర్మాపురం శ్రీనివాస్, సూరారపు ప్రసాద్, ఆశయ్య, శంకర్ పాల్గొన్నారు.

### విద్యార్థినులకు చేయూత

**తిప్పర్తి :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తనవంతు కృషిచేస్తానని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు షూ, టై, బెల్టుల కోసం రూ.40వేలను ఆయన అందజేసి మాట్లాడారు.

### నిధులు మంజూరు

సాక్షి ఎఫెక్ట్..

**నార్కట్‌పల్లి :** మండలంలోని మాండ్ర గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బీటీ లేచి గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలు మాత్రమే నడుస్తున్నాయి. దాదాపు 5 కిలోమీటర్లు మేర తేలిన కంకరతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు నార్కట్‌పల్లి మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ నెల 4వ తేదీన సాక్షి దినపత్రికలో అధ్వాన రోడ్డుతో అవస్థలు అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు.. నార్కట్‌పల్లి, చౌటబావి, మాండ్ర గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు రెన్యూవల్ చేయడానికి రూ.82.50 లక్షలు ఎంఆర్ఎం నిధులు మంజూరు చేశారు.

### సభలను జయప్రదం చేయాలి

**నకిరేకల్ :** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10 నుంచి 30వ తేదీ వరకు జరగబోయే సీపీఎం మండల శాఖ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల కోరారు. నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.